నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
14 మంగళవారం, మే 2024 పేజీలు: 08

# గెలుపు గుర్రం ఎవరు?

## విజయంపై ధీమాగా ప్రధాన పార్టీలు




పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజానీకమంతా ఎంతో ఉత్కంఠగా ఎదురు చూసిన 2024 సార్వత్రిక ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ప్రారంభమయ్యాయి. ఇకపోతే రాష్ట్రం మొత్తం మీద జరిగే పోలింగ్ సరళి ఒక ఎత్తైతే కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల పట్టణ ఎన్నికల సమరం ఒక ఎత్తు. ఎందుకంటే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత ఇలాఖా పులివెందులలో జరిగే ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. పులివెందులలో వైఎస్ ఫ్యామిలీ రాజకీయాల్లోకి అడుగు పెట్టినప్పటి నుంచి పార్టీ ఏదైనా వైయస్ ఫ్యామిలీలో వ్యక్తి ఎవరైనా సరే గెలుపు తథ్యం అనే అంతలా పులివెందుల వైయస్ కుటుంబానికి 7లో

# పోటెత్తిన జనాలు



- ముందుండిన నడిచిన మహిళలు
- పలు నియోజకవర్గాల్లో భారీగా పోలింగ్ ముగిసిన కీలక ఘట్టం
- కడప, అన్నమయ్యలో 75 శాతం
- చెదురు మెదరు ఘటనల మినహా
- పోలింగ్ ప్రశాంతం
- అభ్యర్థుల భవిష్యత్తు ఈవీఎంలలో నిక్షిప్తం
- జూన్ 4 వరకు టెన్షన్ టెన్షన్

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : కడప, అన్నమయ్య జిల్లాలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ లో జనాలు ఓటెత్తారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని అధికారులు చెప్పిన ఈ సారీ ఓటర్లలో వచ్చిన చైతన్యము మూలంగా ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్ లోకి ఓటర్లు వచ్చి నిల్చోవడం చూసి అధికారులు కూడా ఆశ్చర్యపోయారు. కొందరైతే మాక్ పోలింగ్ ముందే పోలింగ్ స్టేషన్లకు రావడం గమనార్హం. భారీగా ఓటు వేసేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు, వృద్ధులు, యువకులు పోలింగ్ స్టేషన్లకు క్యూ కట్టడంతో ఏ నియోజకవర్గంలో చూసిన భారీ క్యూ లైన్లతో పోలింగ్ స్టేషన్లో దర్శనమిచ్చాయి.

**కడప అన్నమయ్య లో 75 శాతం పైగా**

కడప, అన్నమయ్య జిల్లాలో దాదాపు 75 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. కడప జిల్లాలో పులివెందుల, జమ్మలమడుగు, మైదుకూరు, ప్రొద్దుటూరు, కమలాపురం, బద్వేలు, కడప నియోజకవర్గాలలో ఒక్క కడపలో మాత్రమే తక్కువ పోలింగ్ నమోదయింది. మిగిలిన అన్నిచోట్ల భారీగానే పోలింగ్ నమోదు అయినట్లు సమాచారం. అలాగే అన్నమయ్య జిల్లాలో పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి, రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరులో దాదాపు 75 శాతం పోలింగ్ జరిగినట్లు సమాచారం. మొత్తానికి ఓటర్ వచ్చిన చైతన్యంతో ఈసారి బాగానే ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

**మహిళలే ముందంజ**

సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్లో మహిళలే పెద్ద ఎత్తున పాల్గొని ప్రజల కంటే తామే పోలింగ్లో ముందున్నామని మరోసారి నిరూపించారు. ఉదయం నుండే ఎండలను కూడా లెక్కచేయకుండా పోలీస్ స్టేషన్లకు తరలి రావడం, గంటల తరబడి 8లో

# పోలింగా... పుల్లింగా

## ఈవీఎంల ధ్వంసం - పుల్లంపేట మండలంలో అదుపుతప్పిన ఎన్నికలు
## యదేచ్చగా దాడులు - ఏజెంట్లు అపహరణ పలువురు ఆసుపత్రి పాలు
## పలువురు పై కేసు నమోదు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో అనేక సంఘటనలు చోటు చేసుకున్నా యి. అసలు సోమవారం జరిగింది పోలింగా లేక కూటమి తరపున కూర్చున్న ఏజెంట్ల పుల్లింగా (లాగేయడం) అని పలువురు పార్టీల నాయ కులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లవారుజామున నుండే టిడిపి జనసేన నాయకులపై వైసీపీ నాయకులు దాడులు మొదలు పెట్టడంతో ఒక్క సారిగా మండలంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాపక్కగారి పల్లి సమీపంలో జరిగిన సంఘటనలో టిడిపి నాయకుడు ముద్దా గంగిరెడ్డి పై దాడి జరగడం, ఆయన ఆయన వాహనాలను ధ్వంసం చెయ్యడంతో మొదలైన ఉద్రిక్త వాతావరణం సాయంత్రం వరకు కొనసాగింది. జాగువారిపల్లిలో ఏజెంట్లను భయ భ్రాంతులు చేయడం, అలాగే



వత్తలూరు పంచాయితీలో జనసేన కార్యకర్తను గాయపరచడం, ఇలా అనేక సంఘటనలు చోటు చేసు కున్నాయి. ఎప్పుడు లేనంతగా ఈ సారి ఎన్నికలలో మాత్రం పుల్లంపేట మండలంలో మాత్రం ఎన్నికలు అనేక ప్రాంతాలలో రణరంగాన్ని తలపించాయి. 8లో

# ప్రశాంతంగా ఎన్నికలు

## ఓటు హక్కు వినియోగించుకున్న టిడిపి, వైసిపి అభ్యర్థులు
## లక్కిరెడ్డిపల్లి లో టిడిపి వాహనాలపై వైసీపీ దాడి
## నక్క వాండ్లపల్లి లో వైసీపీ నాయకుల పై టిడిపి దాడి
## గట్టి బందోబస్తు నిర్వహించిన అడిషనల్ ఎస్పీ హైమావతి

రాయచోటి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ లో ఓటర్ల చైతన్యం వెల్లి విసిరింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమే సాయంత్రము 6 గంటలకు ముగిసింది. 73 శాతం మంది ఓటర్లు తమ అమూల్యమైన ఓటును వినియోగించుకున్నారు. రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో చదురు ముదురు సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వైసిపి అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి రామాపురం మండలం శుద్ధమలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్లో వైసిపి అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం పడమటికోన బోడిరెడ్డి గారి పల్లెలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పట్టణంలోని ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్లో తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి పోలింగ్ కేంద్రం సమీపంలో టిడిపి వాహనాలపై వైసీపీ నాయకులు దాడి చేశారు. విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ హేమావతి, డీఎస్పీ శ్రీధర్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను 7లో

# మదనపల్లి నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**- చెదురుముదురు ఘటనల మినహా సజావుగా సాగిన ఎన్నికలు**
**- ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైనులో బారులు తీరిన ఓటర్లు**
**- ఓటర్లకు అన్ని సదుపాయాలు కల్పించిన అధికారులు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : శాసనసభ,పార్లమెంట్ - 2024 ఎన్నికలల్లో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చెదురు మదురు ఘటనలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.సోమవారం ఉదయం 7 గంటల నుండే ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.ఎండను,ఉక్కపోతను సైతం లెక్క చేయకుండా ఓటర్లు ఆసక్తిగా ముందుకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో పండుగ వాతావరణంలో ఎన్నికలు కొనసాగాయి. కొత్తగా ఓటు హక్కును పొంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకుం టున్న యువత దగ్గర నుంచి వయస్సు పైబడిన వృద్ధులు వరకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వచ్ఛం దంగా ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు, ప్రత్యేకంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి క్యూలైన్లకు సంబంధం లేకుండా వారిని ఓటు హక్కు వినియోగిం చుకునే అవకాశం కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి తోపులాటలు సమస్యలు తలెత్తకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.పట్టణంతో పోల్చితే గ్రామాల్లో ఓటర్లు ఓటు వేయడానికి అమితంగా ఆసక్తి కనబరిచారు. యువతీ, యువకులు, మహిళలు, పురుషులు, వృద్ధుల వరకు ప్రశాంత వాతావరణంలో ఓట్లు వేశారు. గ్రామాల నుంచి పట్టణాలకు వలస వచ్చి ఉద్యోగ, ఉపాధి వ్యాపార రంగాలలో కొనసాగుతున్న వారు సైతం వారి వారి స్వగ్రామాలకు తరలి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజా స్వామ్య గొప్పతనానికి నిదర్శనం. కాగా మే నెలలో ఎండలు మండుతున్నప్పటికీ వాతావరణంలో మార్పులు రావడం, వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండటంతో ఎండలు ప్రభావం నుంచి కాస్త ఉపశమనం కలిగింది.ఎన్నికల సరళిని పరిశీలించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థి తులను పరిశీలించడం జరిగింది.అంతే కాకుండా వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ తమ కుటుంబ సభ్యులతో వెళ్ళి స్థానిక మునిసిపల్ ఉర్దూ హైస్కూల్ నందు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులు వారి వారి పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేశారు. కొన్ని చోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తిన స్వల్ప వ్యవధిలోనే వాటిని పరిష్కరించడంతో యదావిధిగా పోలింగ్ కొనసాగింది. అయితే ఓటర్లు ఎవరు వైపు మొగ్గు చూపారనే విషయం తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండల వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. దాదాపు 75 నుంచి 80 శాతం ఓట్లు పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎస్సై హుస్సేన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకే ఓటర్లు పోలింగ్ స్టేషన్ నందు క్యూ లైన్ లోకి చేరుకున్నారు. అలాగే సుండుపల్లి మండల వ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా మహిళా ఓటర్లు అత్యధిక శాతం వినియోగించుకున్నారు. అలాగే రాయవరం గ్రామ పంచాయతీలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ ముగిసింది పాపన్న గారి పల్లి పోలింగ్ స్టేషన్ నందు వృద్ధులు ఓటు హక్కును వినియోగించడానికి ఒక యువకుడు పూర్తి సహకా రం అందించాడు. మండల వ్యాప్తంగా ఉన్న మహిళా ఓటర్లు సైతం లెక్కచేయకుండా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకున్నారు. ఎలక్షన్ పోలింగ్ స్టేషన్ నందు ఎలక్షన్ అధికారులు నీటి వసతిని ఓటర్లకు కల్పించారు. రాయవరం గ్రామపంచాయతీ, పొలిమేరపల్లి గ్రామపంచాయతీ, పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ, మడితాడు గ్రామపంచాయతీలో 2019 ఎన్నికల ఓటింగ్ కంటే 2024 ఎన్నికల ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకున్నారు. రాయవరం హై స్కూల్ నందు, కురవపల్లి నందు, సుండుపల్లి రెడ్డి వారి పల్లి నందు ఓటింగ్ ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభం కావడంతో 6 గంటల క్యూ లైన్ లో ఉన్న ఓటర్లు ఓటు హక్కు వినియోగించే అవకాశం ఎన్నికల అధికారులు కల్పించారు.

## ప్రశాంతంగా పోలింగ్

పెండ్లిమర్రి మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరి గింది. ఉదయం 6 గంటల నుంచి ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్నిచోట్ల మొరాయించడంతో పోలింగ్ మందకొడిగా సాగింది. వెల్లటూరు, పాత సంగటి పల్లె, తిప్పిరెడ్డిపల్లె గ్రామాలలో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు



ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో పోలీసులు, ఎన్నికల సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# చెదురు మధురు సంఘటనల మినహా పోలింగ్ ప్రశాంతం

**ఓటు వేసేందుకు బారులు తీరిన జనం**





రైల్వే కోడూరు మేజర్ న్యూస్. నియోజకవర్గంలో సోమ వారం సార్వత్రిక ఎన్నికలలో భాగంగా చెదురు మధురు సంఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ మొదలైనప్పటికీ అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించాయి. ఎన్నికల అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవడంతో ఇబ్బంది లేకుండా పోయింది. ఉదయాన్నే ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరారు. ఎండ వేడిమి తట్టుకోలేని వృద్ధులు, మహిళలు ఉదయాన్నే ఓట్లు వేశారు. పలు పోలింగ్ కేంద్రాలలో ఎమ్మెల్యే ,ఎంపీ లకు క్రాస్ ఓటింగ్ జరిగింది. సమస్య ఆత్మక గ్రామాలలో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రైల్వే కోడూరు ఎన్నికల అధికారిని లీలా రాణి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఎక్కడ గొడవలు జరుగుతాయో అక్కడ వెబ్ కెమెరాలు తో పాటు మైక్రో అబ్జర్వర్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం దలవాయిపల్లిలో ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ వాతావరణంలో ఈవీఎంను ధ్వంసం చేయడంతో పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. సమస్యను పరిష్కారం చేసి మరో ఈవీఎం ను ఏర్పాటు చేసి పోలింగ్ను కొనసాగించారు. పెనగలూరు మండలంలో కొండూరు పోలింగ్ కేంద్రంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కొంతసేపు పోలింగ్ ఆగిపోయింది. తిరిగి అధికారులు జోక్యం చేసుకొని పోలింగ్ కొనసాగించారు. అక్కడక్కడ స్వల్ప సంఘటనలు చోటు చేసు కుంటాయి. రైల్వే కోడూరు మండలంలోని తిమ్మిశెట్టి పల్లె పోలింగ్ బూత్ వద్ద ఇరువర్గాలు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పుల్లంపేట మండలంలోని దలవాయి పల్లెలో జరిగిన దౌర్జన్యకాండపై కూటమి నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఐదు మండలాల్లో స్వల్ప సంఘటనలు తప్ప మిగతా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు 70 శాతం పోలింగ్ అయినట్టు అధికారులు తెలిపారు.

## చిట్వేలిలో ప్రశాంతంగా పోలింగ్

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సాధారణ ఎన్నికలలో ఈరోజు చిట్వేలి మండలంలో ఎక్కడ చిన్న హింసాత్మక సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరిగిందని తాసిల్దార్ జ్ఞానేశ్వరి తెలియజేశారు ఏడు గంటల వరకు 67 పోలింగ్ నమోదైనట్లు ఇంకా చాలా గ్రామాలలో పోలింగ్ జరుగుతుందని కొన్ని గ్రామాలలో 9 ,10 గంటల వరకు జరగవచ్చని ముఖ్యంగా రాజుగుంటలో అధికారుల నిర్లక్ష్యము ప్రస్ఫుటంగా కనబడింది సాయంత్రం 6 గంటలకు కూడా దాదాపు ఇంకా 200 మంది లైన్‌లో వెయిట్ చేస్తున్నారంటే అధికారులు మీద తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయి సిద్ధారెడ్డి పల్లి వెంకటరాజు పల్లి చిట్వేలి మరి కొన్ని గ్రామాలలో సాయంత్రం ఏడు గంటలకు కూడా పోలింగ్ పూర్తికాక ప్రజలు ఓటింగ్ కోసం ఎదురుచూస్తూ ఉన్నారు మొత్తం మీద అధికారుల సమిష్టి కృషి వలన ఎలాంటి హింసాత్మక సంఘటన జరగకపోవడం మండల ప్రజలు ఊపిరి



పీల్చుకున్నారు చిట్వేలి ఎస్సై తన సిబ్బందితో అన్ని పోలింగ్ కేంద్రాలను అప్రమత్తత చేస్తూ పోలింగ్ సజావుగా జరగడంలో పోలీస్ సిబ్బంది ముఖ్యభూమిక పోషించారు

## రామాపురంలో ఎన్నికలు ప్రశాంతం

రామాపురం మేజర్ న్యూస్: మండలంలో 13 గ్రామ పంచాయతీ పరిధిలోని 32 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం ఓట్లు పోలయ్యాయి. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలుగా పోలీసులు శాంతిభద్రతలు పర్యవేక్షణల తీసుకున్నారు పోలింగ్ కేంద్రాల వద్దకు ఎండలు సైతం లెక్కచేయకుండా మహిళా ఓటర్స్ వృద్ధులు వికలాంగులు పోలింగ్ కేంద్రాల వద్దకు బారులు తీరడం విశేషం. మండలంలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్దకు 5 మొబైల్ టీంలు రెండు స్పెషల్ టీంలు విస్తృతంగా తిరిగాయి. గతంలో ఎన్నడూ కూడా చూడని విధంగా ఎన్నికలు జరగడం పట్ల ప్రజలు ఓటర్లు ఊపిరి పిలుచుకున్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన స్వ గ్రామం లోని ఎర్రమ రెడ్డి గారి పల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో



ఆయన స్వ గ్రామంలో బయ్యా రెడ్డి గారి పల్లెలో ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. కాగా ఓటర్లు ఎండ తీవ్రతకు తట్టుకోలేక సాయంత్రం పొద్దుబోయే వరకు కూడా పోలింగ్ కేంద్రాల వద్ద బాలు తీరడం విశేషం. చిట్లూరు నల్లగుట్టపల్లి పంచాయతీలోని కొత్తపల్లి. సూర్య నారాయణపురం .పోలింగ్ కేంద్రాల్లో రాత్రి పొద్దు పోయే వరకు ఎన్నికల సిబ్బంది ఓటర్లతో ఓట్లు వేయించడం విశేషం.

# ప్రజా తీర్పులో విజయం నాదే

## కాంగ్రెస్ అభ్యర్థి ఎన్ డి విజయ జ్యోతి

కలసపాడు మేజర్ న్యూస్ బద్వేల్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జరిగిన ఎన్నికలలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్ డి విజయ జ్యోతి తెలిపారు సోమవారం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రక్రియపై ఆమె సూర్య పత్రికలతో మాట్లాడుతూ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజాతీర్పులో విజయం నాదే అని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు నియోజకవర్గంలో అన్ని మండలాల గ్రామాల ప్రజలు ఓటర్లు నన్ను ఎంతో ఆప్యాయతగా అభిమానంతో స్వాగతించి ఆదరించినందుకు ఓటరు మహాశయులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని ఆమె తెలిపారు.

# పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎస్పీ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ అంతట సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎర్రగుంట్ల పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం అధికారులకు సిబ్బందికి పలు సూచన చేశారు. క్యూ లైన్ పరిశీలించి సజావుగా పారదర్శకంగా జరిగేలా విధులు నిర్వహించాలని, ఇలాంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా అందరూ అప్రమత్తంగా మెలగాలని ఆదేశించారు.

# ఒంటిమిట్ట మండలంలో ఎన్నికలు ప్రశాంతం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్.13 ఆంధ్రప్రదేశ్లో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలంలో సోమవారం ఎన్నికల అధికారులు ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించారు. ఒంటిమిట్ట మండలానికి చెందిన ప్రజలు ఉద్యోగరీత్యా పలు ప్రాంతాల్లో ఉండటంతో తమ సొంత గ్రామాలకు వచ్చి ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో 13 పంచాయతీలు ఉండగా ఆ పంచాయతీల్లో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షేత్రస్థాయి పోలీసు అధికారుల ఆదేశాల మేరకు ఓటర్లకు గట్టి భద్రతను కల్పించారు. అందిన సమాచారం మేరకు మండలం మొత్తం మీద సుమారు 70 నుండి 80 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. క్షేత్రస్థాయి పోలీసు అధికారుల ఆదేశాల మేరకు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తమరాజు ఆధ్వర్యంలో ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు అన్ని పోలింగ్ బూత్లను పర్యవేక్షిస్తూ పోలీసులకు దిశా నిర్దేశితం తెలుపుతూ తగిన విధంగా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పోలీసుల భద్రత బలగాల మధ్య మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగం చేసుకున్నారు. ఉదయం 7:00 గంటల నుంచి బూతులలో ఉన్న క్యూలైన్లలో ఓటర్లు ఎండను సైతం లెక్కచేయకుండా బారులు తీరారు. స్థానిక నాయకులు ఓటర్లకు మంచినీటి సదుపాయం, అల్పాహారం , భోజనం ఏర్పాటు చేశారు. వృద్ధులు సైతం క్యూలైన్లో వేచి ఉండి ఓటు వేయడం జరిగింది. ఎక్కడ కూడా చిన్న పొరపాటు జరగకుండా ఏ విషయంలోనూ రాజీ పడకుండా పోలీసు బలగాలు ఓటర్లకు రక్షణ కల్పించారు. ఏది ఏమైనప్పటికీ సార్వత్రిక ఎన్నికలు ఒంటిమిట్ట మండలంలో ప్రశాంతంగా జరిగాయని చెప్పాలి.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు సోమవారం ఉదయం 6 గంటలకు పోలింగ్ స్టేషన్లో వద్ద భారీగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ప్రజలు క్యూ లైన్ కట్టారు అయితే నియోజకవర్గంలో అక్కడక్కడ చెదురుమదురు సంఘటనలు తప్ప ఎక్కడ భారీగా జరిగినట్లు లేవు పోలీసులు ఎస్పి ఆదేశాల మేరకు కిందిస్థాయి సిబ్బంది భారీగా బలగాలను దించి ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులు జోక్యం చూసుకొని సర్ది చెప్పి పంపించేవారు మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో సాయంత్రం భారీ వర్షం కురవడంతో ఈవీఎం మిషన్ పనిచేయలేదని ఓటర్లు ఎదురు చూశారు ఆ తర్వాత పోలీసులను తెలియదని గేట్లు మూసివేయడంతో ప్రజలు వెనుతిరిగి పోయారు సాయంత్రం ఐదు గంటలకు రిపోర్టు ప్రకారం78. 55 శాతం నమోదయినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు 6 గంటలకు దాదాపు 83. 40% ఓటర్లు తమ వారి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు ఈ సార్వత్రిక ఎన్నికల్లో పరిస్థితి భారీగా నమోదు కావడంతో ఎవరి అంచనాలో వాళ్ళు నాయకులు ఉన్నారు

# వీరబల్లిలో పోలింగ్ పరిశీలించిన సుగవాసి ప్రసాద్ బాబు

వీరబల్లి , మేజర్ న్యూస్: వీరబల్లి మండలంలో టౌన్ హై స్కూల్ నందు పోలింగ్ పరిశీలించిన రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు సోమ వారం ఉదయం వీరబల్లి పరిధిలోని వార్డులో ఉన్న 34 పోలింగ్ బూత్ లో సుగవాసి ప్రసాద్బాబు పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్ర మించిన ఓటు హక్కును ప్రతి ఒక్క ఓటరు వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటు వంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించన రెవెన్యూ శాఖ, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# లక్కిరెడ్డిపల్లె మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్బీ లక్కిరెడ్డిపల్లి మండలం 16 గ్రామపంచాయతీలు పరిధిలో నాలుగో విడత ఎన్నికలు సోమవారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి ఓటర్లు స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకున్నారు మండలంలోని అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు జరిగాయి మండల అధికారులు మరియు పోలీస్ బందోబస్తు ఘర్షణ స్థలాలకు హుటాహుటిన అక్కడికెళ్లి వారి ఆధ్వర్యంలో పరిష్కరించి మళ్లీ భయ ప్రాంతాల గురి కాకుండా వారి కి కౌన్సిలింగ్ ఇచ్చి ఓటును సజావుగా వినియోగించుకునేటట్టు చూశారు కొన్ని గ్రామాలలో గ్రామపంచాయతీలో పోలింగ్ బూత్ వద్ద ఇరు పార్టీల మధ్య ఘర్షణ జరగడంతో అడిషనల్ ఎస్పీ హైమావతి డిఎస్పి శ్రీధర్ స్పెషల్ పార్టీ స్థానిక సీఐ జీవన్ గంగాధర్ బాబు ఎస్సై విష్ణువర్ధన్ వారు ఓటర్లతో చర్చించి సమస్య పరిష్కారం చేసి సజావుగా పోలింగ్ జరిగేటట్టు చూశారు అనంతరం లక్కిరెడ్డిపల్లి టౌన్ లోని 18 16 బూతుల్లో రాత్రి సమయంలో కూడా ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి

# ఓట్లు వేసేందుకు ఉత్సాహం చూపిన మహిళలు, వృద్ధులు

## బిద్దాలమిట్టలో టిడిపి, వైసీపీ నేతల మధ్య ఘర్షణ



వేంపల్లె మేజర్ న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండల వ్యాప్తంగా ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. ఓటు వేసేందుకు వృద్ధులు, మహిళలు ఉత్సాహంగా పోలింగ్ బూత్ల వద్దకు వచ్చారు. ఉదయం 6 గంటలకే ఆయా పోలింగ్ బూత్ ల వద్ద ఓట్లు వేసేందుకు ప్రజలు తరలిరావడంతో ఆయా పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్లతో కళకళలాడింది. ఉదయం 7 నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ బూత్ ల వద్ద ప్రజలు బారులు తీయడం జరిగింది. రెండు గంటల నుండి ఓటింగ్ మందగించింది. బిద్దాలమిట్ట ప్రాంతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టిడిపి నాయకులు మధ్య మాటల యుద్ధం జరిగి స్వల్ప ఘర్షణ వరకు దారి తీసింది. దీంతో వైసీపీ నేతలు టిడిపి నాయకులపై దాడి చేశారు. విషయం తెలుసుకున్న సిఐ చాంద్ బాషా హూటా హుటినా ఆ ప్రాంతానికి వెళ్లి ఘర్షణ జరగకుండా చర్యలు తీసుకోవడంతో ఘర్షణ సద్దుమణిగింది. ఎలాంటి ఘర్షణలు జరగకుండా పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్, సిఐ చాంద్ బాషాలు పోలింగ్ కేంద్రాల వద్ద ఆయా పార్టీల నేతల గుంపులు లేకుండా చేశారు. ఓటింగ్ జరిగే సమయంలో వాతావరణం కూడా అనుకూలించడంతో ప్రజలు ఓట్లు వేసేందుకు తండోపతండాలు తరలివచ్చారు. ఎక్కువగా మొయిన్ బజార్లో ఉన్న పోలింగ్ బూత్ల వద్ద ఇరు పార్టీలకు చెందిన నాయకులు మోహరించి ఉండడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. మండల వ్యాప్తంగా దాదాపు 80 శాతం పైగా ఓటింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికలు చిన్న చిన్న సమస్యలు తప్పా ప్రశాంతంగా జరగడంతో అధికారులు, పోలీసులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# బారులు తీరిన ఓటర్లు



ముద్దనూరు మేజర్ న్యూస్ మండలంలో మేజర్ పంచాయతీ పరిధిలోని 10 పోలింగ్ బూతులకు గానూ 3 పోలింగ్ కేంద్రంలలో 87. 79% శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ అధికారి తెలిపారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7గంటల నుంచి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.19 గ్రామ పంచాయతీలకు సంబంధించి 38 పోలింగ్ కేంద్రాలలో 27,184 ఓటర్లు ఉండగా వృద్ధ ఓటర్లు, బాలింతలు ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం లోపు 50% ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ. పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సిఐ దస్తగిరి, సీఐ వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో 10 క్యూఆర్ టీం మొబైల్ వాహనాలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

# చిట్వేలి లో ఓటర్ అవస్థలు

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం తనకు నచ్చిన ప్రతినిధులు ఎన్నుకోవడానికి సువర్ణ అవకాశం రాజ్యాంగం కల్పించింది అధికారుల నిర్లక్ష్యం లేక లోపం ఎక్కడుందో తెలియదు కానీ కొన్ని ప్రదేశాలలో క్యూ లైన్లు ఏర్పాటు చేయక పోగా ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బంది పడ్డారు కొన్ని పోలింగ్ బూతులలో పోలీస్ సిబ్బంది కృషి వల్ల క్యూలైన్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేశారు కానీ కొన్ని ఏరియాలలో పాటించకపోవడం వల్ల ఓటరు తీవ్రస్థాయిలో ఇబ్బంది పడ్డారు అయినప్పటికీ ఓపిక నిలబడి సాఫ్ట్వేర్ ఇంజనీర్లు గ్రాడ్యుట్స్ చదివిన నిరుద్యోగులు భారీ స్థాయిలో ఓటింగ్ లో పాల్గొన్నారు



సోమవారం ఉదయం రాయచోటి, మాసాపేట మార్కెట్ యార్డ్ సమీపంలోని పోలింగ్ బూత్ 169లో.. తన ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి, ఎం.అభిషిక్త్ కిశోర్...



సోమవారం ఉదయం, రాయచోటి, కె రామాపురం లోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాల పోలింగ్ కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న అన్నమయ్య జిల్లా డిఆర్ఓ సత్యనారాయణరావు.



పీలేరు నియోజకవర్గం తలపుల 216 పిఎస్ పోలింగ్ కేంద్రంలో ఉత్సాహంగా క్యూలో నిలిచిన ఓటర్లు



తంబళ్లపల్లె నియోజకవర్గం సోంపల్లి ఎంపీపీ స్కూల్ పోలింగ్ కేంద్రం కేంద్రంలో క్యూలో నిలిచిన ఓటర్లు



రాయచోటి నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్...













కమలాపురం నియోజకవర్గం చెన్నూరు ఎంపీపీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో క్యూలో నిలిచిన ఓటర్లు



ముద్దనూరులో వృద్దులు, ఓటు వినియోగిస్తున్న దృశ్యం



## ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్



ములకలచెరువు, మేజర్ న్యూస్, మే 13: తంబళ్లపల్లి నియోజకవర్గం లోని తంబళ్లపల్లి, పెద్దతిప్పసముద్రం, బి కొత్తకోట, ములకలచెరువు, కుర బలకోట, పెద్దమండెం మండలాలలో 236 పోలింగ్ కేంద్రాలలో సోమవారం ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. నియో జక వర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 1136 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాచింగ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని 6 మండలాలలో 224802 మంది ఓటర్లు ఉండగా, అందులో 110627 మంది పురుషులు, 114163 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 6 గంట ల వరకు పోలింగ్ బూతులలో ఓటింగ్ నిర్వహించారు. సాయంత్రం పోలింగ్ మూగిసే సమయానికి 72.34% నమోదయినట్లు ఎన్నికల అధికారి తెలి పారు. పెద్దతిప్పసముద్రం మండలంలోని జంగం రెడ్డి గారి పల్లి పోలింగ్ కేంద్రం వద్ద విద్యుత్ సమస్యతో రాత్రి 8 గంటల వరకు వర్షంలో తడుస్తూ ఓటర్లు వేచి ఉన్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా గ్రామాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ట్రైని డిఎస్పి ప్రశాంత్ తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, సతీ మణి కల్పనా రెడ్డి కదిరినాధునికోట పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల పట్టణం లోని ఐసిడిఎస్ అంగన్ వాడి భవనం బూతు నెంబర్ 52 లో ఎమ్మెల్సీ బీసీ గోవింద్ రెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండ లంలో దాదాపు 70% పోలిం గ్ నమోదు అయినట్లు అధికా రులు తెలిపారు. పోలింగ్ రోజున మహిళలు వృద్ధులు ఉదయం నుండే బారులు తీరారు. మండలంలో దాదాపు 60000 ఓటర్లు ఉన్నారు. పోరుమామిళ్ల మండలంలో 8000 నుండి 10000 వరకు వైయస్సార్సీపీకి మెజార్టీ రావచ్చని అంచనా వేస్తున్నారు. మండలంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఎస్సై మల్లికార్జునరెడ్డి సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### సిఐ చిరంజీవి ఎస్సై నాగ మురళి



కలసపాడు,:మేజర్ న్యూస్: బద్వేలు అసెంబ్లీ నియోజక వర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం కలసపాడు మండలం లో జరిగిన శాసనసభ పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా పోరుమామిల్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఆధ్వర్యం లో కలస పాడు యస్ఐ నాగమురళి గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.అన్ని బూతుల వద్ద సంబంధిత అధికారులు సిబ్బందిని నియమించారు.ఎక్కడకూడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి భద్రతా చర్యలు తీసుకొని మండలంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రతి విషయం ప్రణా ళికా బద్ధంగా కృషి చేసేందుకు ఎన్నికల అధికారులను ప్రోత్సహించి సక్రమం గా అమలు చేయడంలో సీఐ చిరంజీవి, యస్ఐ నాగమురళి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు ప్రక్రియ పట్ల ప్రజలు ఊపిరి పీల్చుకొన్నారు.

## బద్వేలులో పోలింగ్ ప్రశాంతం...76 శాతం పైగా ఓటింగ్ నమోదు



బద్వేలు మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా అసెంబ్లీ పార్లమెంటు స్థానాలకు జరిగిన ఎన్నిక ప్రశాం తంగా ముగిసింది ఓటింగ్ శాతం 76% శాతానికిపైగా నమోదు అయింది ఒకటి అర చెదురు మదురు సంఘటనలు మినహాయిస్తే ఎన్నికల తతంగం సజావుగానే సాగింది ఉదయం 7 గంటల నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన దృశ్యం కనిపించింది ముందు నుంచి ఎన్నికల నిర్వహణకు అడ్డుపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్న పోలీస్ ఉన్నతాధికారుల హెచ్చరికలు ప్రభావవంతంగా పనిచేశాయి పోలింగ్ స్టేషన్ల చుట్టుపక్కల ఏ పార్టీకి చెందిన లేదా ఓటు వేసిన ఓటర్లు గుమి కూడినప్పటికీ పోలీసులు వారందరినీ అక్కడి నుంచి పంపించి వేయడం వల్ల పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల నాయకుల సంచారం తగ్గింది ఓటర్లను సెల్ ఫోన్లు బూతులోకి తీసుకువెళ్లడాన్ని అధికారులు నిషేధించారు ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో రెండు విభాగాలుగా అసెంబ్లీ మరియు పార్లమెంట్ అభ్యర్థి అభ్యర్థులను ఓటర్లు ఎన్నుకున్నారు మొదట ఈ అంశం తెలియని కొందరు ఓటర్లు ఈవీఎంలపై తమకు సంబంధించిన గుర్తులేదని ఆరోపించగా పోలింగ్ అధికారులు పార్లమెంటు అసెంబ్లీకి విడివిడిగా ఈవీఎంలు ఉంటాయని వివరించారు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం వల్ల ఓటర్లకు ఎంతో ఉపశమనం కనిపించింది టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ స్వగ్రామమైన చిన్నకేశంపల్లె బూతు వద్ద ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ తలెత్తడంతో పోలీసులు ఇరు వర్గాలకు చెందిన వ్యక్తులను స్టేషన్ కు తరలించారు పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల అక్కడక్కడ కొందరు నాయకులు డబ్బులు రహస్యంగా డబ్బులు పంపిణీ చేస్తూ కనిపించినప్పటికీ పోలీసుల నిఘా తీవ్రం కావడంతో పోలింగ్ కేంద్రాలకు దూరంగా నివాస గృహాలలో ఈ తంతు నిర్వహించడం కనిపించింది ఇప్పటివరకు బిజెపికి పెద్దగా పట్టులేని కమలం గుర్తుపై కూటమి ప్రభావం వల్ల మంచి గుర్తింపు లభించింది కమలంపై ఓటు వేయడం గురించి చర్చించుకోవడం జరిగింది.కొన్ని పోలింగ్ కేంద్రాలలో బద్వేలు మండలంలోని కోన సముద్రం, చిన్న గోపవరం తదితర పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు నిర్వాహణలోపం తలెత్తడంతో పోలింగ్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు ఇప్పటివరకు చాలామంది ఓటర్లకు ఈవీఎం ఓటింగ్ పై అవగాహన ఉన్నప్పటికీ బటన్ నొక్కిన అనంతరం సంబంధిత గుర్తుపై లైటు వెలిగి బీప్ అనే శబ్దం రావడం వరకు మాత్రమే ఇంతవరకు తాము పాల్గొన్న ఎన్నికలలో ఓటర్లు ఎదుర్కొన్న అనుభవం ఎన్నికలలో అందుకు భిన్నంగా ఈవీఎం పక్కనున్న బాక్స్ లో తాము ఎవరికి ఓటు వేశామన్నటువంటి అంశాన్ని ధృవీకరిస్తూ డిస్ప్లే పై ఒక చీటీ కనిపించిన అనంతరం సంబంధిత బాక్సులో పడిపోతుంది ఈ అంశాన్ని చూసిన ఓటర్ తమ ఓటును తమకు కావలసిన అభ్యర్థికే వేశామనే సంతృప్తిని పొందారు మొత్తానికి నేతల భవిష్యత్తు ఈవెన్ లో దాగి ఉందని చెప్పవచ్చు

## ప్రశాంతంగా ఓటింగ్



పెద్దమండ్యం, మేజర్ న్యూస్, మే 13 పెద్దమండ్యం మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది ,మండలంలో 31 పోలింగ్ కేంద్రాల్లో 28 వేల 250 మంది ఓటర్లు ఉన్నారు ఇందులో సుమారు 80 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వివేగించు కున్నారు, గతంలో కొన్ని పోలింగ్ కేంద్రాల లోవద్ద చిన్నచిన్న గలాటాలు జరిగేవి, అయితే ఈ ఏడాది వెబ్ కెమెరాలో ఏర్పాటు చేయడం వల్ల ప్రజా స్వామ్యబద్ధంగా ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకున్నారు ,అయితే కొన్ని పొలింగ్ కేంద్రంలో ఈవిఎంలు మోర ఇంచాడము వల్ల పోలింగ్ ఆలస్యమైనది. ఆరు గంట సమయం ముందే బండమీదపల్లి పంచాయతీ తురకపల్లి, సిద్దవారం పంచాయతీ కోటగుట్టపల్లి, పెద్దమండ్యం పంచాయితీ రెడ్డివారిపల్లి ,శివపురం ,బండ్రేవు ,కలిచెర్ల ఉర్దు ప్రాథమిక పాఠశాల లో ఓటర్లువ్ బార్లు తీరారు,6 గంటలకు సమయానికి పోలింగ్ కేంద్రాల లోపల ఉన్న ఓటర్లు కు చీటీలు ఇచ్చి ఆతర్వాత వారికి ఓటింగ్ వేయడము జరిగింది, పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు, అయితే కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు మౌలిక సదుపాయాలు అధికారులు విఫలమయ్యారు.

# ఓటింగ్ కోసం కష్టపడిన ప్రధాన పార్టీలు

### మండలంలో 90.91 శాతం పోలింగ్



రాజుపాళెం,మేజర్ న్యూస్: జరిగిన ఎన్నికల్లో గ్రామాల్లో ఎక్కువ శాతం ఓటింగ్ నమోదు అయ్యేందుకు ప్రధాన పార్టీలైన వైసిపి-టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు అభిమా నులు ఎక్కువ కృషి చేశారు.గతంలో కంటే సోమవారం జరిగిన ప్రొద్దుటూరు శాసనసభ,కడప పార్లమెంటు స్థానానికి రాజుపాళెం మండలంలోని 33 పోలింగ్ కేంద్రాల్లో 90.91శాతం ఓటింగ్ జరి గింది ఈ ఎన్నికలు సాఫీగా జరిగేందుకు పోలీస్ యంత్రాంగం కష్టపడ్డారు. ప్రొద్దుటూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమా పురంలోని పోలింగ్ కేంద్రం 19 లో పోలింగ్ సరళిని పర్యవేక్షించారు అయితే ప్రధానంగా వైసిపి- టిడిపి శ్రేణులు ఎక్కువ ఓటింగ్ కోసం ఉపాధి ఉద్యోగ రీత్యా ఇక్కడిఓటర్లు వేరే ప్రాంతాల్లో ఉన్నవారిని రప్పించారు పొరుగు రాష్ట్రాల్లోని హైదరాబాదు బెంగళూరు నగరాల్లో ఎక్కువ ఓటర్లు ఉన్నారు ఇరు పార్టీలు పోటాపోటీగా ఈ ఎన్నికల్లోఓటుహక్కునువినియోగించుకునేందుకు ఎక్కువ కృషి చేశారు.గత పది రోజుల నుంచి వేరే ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించి పోలింగ్ రోజు ఇక్కడికి వచ్చే విధంగా తమ వంతు ప్రయత్నాలు చేయడంలో విజయం సాధించారు గ్రామాల్లో శాసనసభ, పార్లమెంటు ఎన్నికలు గ్రామపంచాయతి ఎన్నికలు తలపించే విధంగా వైసిపి-టిడిపి పార్టీ నాయకులు తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు.రాజుపాళెం ఎస్ ఐ పి.తులసి నాగప్రసాద్ పోలింగ్ విధులకు హాజరైన ఇతర ప్రాంతాల్లోని పోలీసు ఉన్నత అధికారులు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాటుపడ్డారు

## ఓటు హక్కు వినియోగించుకున్న జెబిఎన్‌పి అభ్యర్థి దాసరి రవిశంకర్



కడప సిటి, మేజర్‌న్యూస్: గత సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసిన దాసరి రవిశంకర్ వేంపల్లిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం తాను నియోజకవర్గ పరిధిలోని పులివెందుల, వేముల,చక్రాయ పేట, లింగాలలో ఉన్న బూతులను సందర్శించి పోలింగ్ సరళిని పర్యవేక్షించినట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదన్నారు పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తన ఓటు హక్కును సొంత గ్రామం అయిన నిడ్జి గ్రామంలో వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ఓటర్లందరూ కూడా తమ ఓటు హక్కును వినియోగించుకొని జిల్లాలోనే నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు. యర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి తన ఓటు హక్కును పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (కొట్టం స్కూల్) నందు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్వగ్రామంలో ఓటు వేసిన బీటెక్ రవి



సింహాద్రిపురం. మేజర్‌న్యూస్: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆయన స్వగ్రామం పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం కసునూరు గ్రామంలోని బూత్ నెంబర్ 9 లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఇప్పటివరకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఓటింగ్ బాగా జరిగిందని ఇకపై అదేవిధంగా నిర్వహించేలా పోలీసులు చర్యలు చేపట్టాలని కోరారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా పోలింగ్ నమోదు అయినట్లు ఆయన తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్ : రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం ఎర్రమరెడ్డి గారిపల్లెలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, మంచి చేసే నాయకులను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## పీలేరులో ఎన్నికలు ప్రశాంతం



పీలేరు, మేజర్ న్యూస్ : పీలేరు నియోజకవర్గంలో సోమవారం ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్వల్ప వాదోపవాదాలు తప్ప ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదు. ఓటర్లు పోలింగ్ బూత్ వద్ద ఏడు గంటల ముందే గేట్లువద్దకు చేరుకున్నారు. గేట్లు తెరిచిన వెంటనే పోలింగ్ బూత్ వద్ద ఓటర్లు బార్లు తీరారు. పండు ముసలి వారు, గర్భిణీ స్త్రీలు, వికలాంగులు, బాలింతలు, కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు 60 శాతం ఓట్లు పోలింగ్ అయ్యాయి. ఈ నియోజకవర్గంలో మొత్తం 2,35,265 ఓటర్లు ఉన్నారు. ఇందులో 114562 మంది పురుషులు ఉండగా, 119265 స్త్రీలు, 22 మంది ఇతరులు ఉన్నారు. నియోజకవర్గంలో గుర్రంకొండ, కలికిరి, పీలేరు , కలకడ, కె.వి పల్లి, వాయల్పాడు అనే ఆరు మండలాలు ఉన్నాయి. గుర్రంకొండ మండలంలో అతి తక్కువ 34718 మంది అభ్యర్థులు ఉండగా, పీలేరు మండలంలో 62507 ఓటర్లు ఉన్నారు. ఎంపీ బీజేపీ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపిఎమ్మెల్యే అభ్యర్థి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కలికిరి మండలంలోని నగిరిపల్లిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చదుము మండలంలోని ఎర్రావారిపల్లిలోను, ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి వాయల్పాడు మండలంలోని వాల్మీకిపురంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2019లో 223584 మంది ఓటర్లు ఉండగా 172380 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనగా 78 శాతం ఓటర్లు పాల్గొన్నారు.

## మొరాయించిన ఈవీఎంలు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : నగరంలోని 259వ పోలింగ్ బూత్ నందు మూడు గంటల నుంచి మురాయించిన ఈవీఎం. ఈవీఎంలు పనిచేయడం లేదని అధికారులు ప్రజలకు తెలపడంతో గంట తర్వాత మళ్లీ ఓట్లు వేయడానికి వెళ్లిన ప్రజలకు ఈవీఎం పూర్తిగా పనిచేయడం లేదని, సమస్య వివరించామని కొత్తవి ఈవీఎంలు వచ్చిన తర్వాత ఓటును వినియోగించుకోవచ్చు అని సమయపాలన మించిపోతే వీలు ఉండదని అధికారులు చెప్పడంతో, ఆగ్రహించిన ప్రజలు మా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని బైఠాయించిన ఓటర్లు. చేసేదేమీ లేక అధికారులు సమయం ముగిసిన కూడా ఓట్లు జరిపించారు.



**సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకోన్న ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మరియు సతిమణి అలివేలమ్మ. సోమవారం వేంపల్లెలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును వారు వినియోగించుకున్నారు.**

## గెలుపు గుర్రం ఎవరు?

మొదటిపేజీ తరువాయి

పరిస్థితిలో వచ్చేనెల నాలుగవ తేదీ విడుదలయ్యే ఎన్నికల ఫలితాల మీద ఆధారపడవలసి వస్తోంది. గెలుపు మాదంటే మాదని మూడు పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పులివెందుల గెలుపు గుర్రం ఎవరు గెలిచినవారి మెజారిటీ ఎంత అని విశ్లేషించే పనిలో పడ్డారు స్థానిక ప్రజలు. అందుకే రాష్ట్ర ప్రజానీకం చూపు కడప జిల్లా వైపు అందునా ప్రత్యేకించి పులివెందుల వైపు ఉంటుందన్నది జగమెరిగిన సత్యం.

## ఓటు హక్కును వినియోగించుకున్న టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి తన స్వగ్రామంలో భార్య భర్తలు కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి అధికారులకు రావడం ఖాయమని అన్నారు ఓటర్లు నియోజవర్గంలో ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రత చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెల్చడం ఖాయమని తెలిపారు ఈ సార్వత్రిక ఎన్నికల్లో తన స్వగ్రామంలో దేవగుడి గ్రామంలో ఓటు హక్కు వినియోగించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు జమ్మలమడుగు నియోజకవర్గంలో అందరూ కూడా తమ ఓటు హక్కును వినియోగించుకొని జిల్లాలోని నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టాలని ఆయన కోరారు మీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని ప్రతి ఒక్కరికి తప్పకుండా దగ్గరికి తీసుకొచ్చి వారికి అందిస్తామని తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి : వైఎస్ అవినాష్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం ఉదయం వైసీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి తమ ఓటు హక్కును భాకరాపురం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ ఓటు హక్కును కల్పించిందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కును గౌరవిస్తూ తమ ఓటు హక్కును వినియోగించుకొని తద్వారా మంచి నాయకుని ఎన్నుకోవాలని తెలిపారు.

## బి. కొత్తకోటలో ప్రశాంతంగా ఎన్నికలు



బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ : బి. కొత్తకోట మండలంలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం దాకా భారీ సంఖ్యలో ప్రజలు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.. ఈ సందర్భంగా పురుషుల కంటే మహిళలు ఓటు వేసేందుకు ఆసక్తి కనబరిచారు. పోలింగ్ కేంద్రాల వద్ద చెదురుమొదురు ఘటనలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# మా మొదటి ఓటు..



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామపంచాయితీ, నందు సోమ వారం ఎన్నికల సందర్భంగా 254 పోలింగ్ బూత్‌లో తమ ఓటు తో భవిష్యత్తును నిర్ణయించుకున్న చిన్నారులు భారతదేశపౌరులుగా, భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాష్ట్రం అభివృద్ధి చెందాల ని, సమాజం పురోగతి సాధించా లని మావంతు కర్తవ్యంగా మా మొదటి ఓటు వినియోగించుకున్నామన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి





చెదరగొట్టి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా రాయచోటి మండలం నక్క వాండ్ల పల్లెలో వైసీపీ, టిడిపి నాయకులు కరలతో దాడి చేసుకున్నారు ఈ దాడిలో వై సీపీ నాయకుడు తిరుపాల్ నాయుడు గాయపడ్డారు. అదేవిధంగా టిడిపి వర్గీలు కూడా గాయపడ్డారు.. అదేవిధంగా రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలోని పోలింగ్ కేంద్రంలోనికి వైసీపీ నేత దశరథరామి రెడ్డి వెళ్లేందుకు ప్రయత్నించగా టిడిపి నేత రమణారెడ్డి అడ్డుకున్నారు. దీంతో ఆ పోలింగ్ కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి ఇరు వర్గాల వారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అడిషనల్ ఎస్పీ హైమావతి నియోజకవర్గంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. అదే విధంగా డిఎస్పి శ్రీధర్ బాబు ఎటువంటి సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### ఓట్లు వేసేందుకు బారులు తీరిన ప్రజలు



చెన్నూరు మేజర్ న్యూస్: అసెంబ్లీ,ఎంపీ స్థానాలకు సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ నిర్వహించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్దకు మహిళలు,పురుషులు భారీగా తరలివచ్చి క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు.పలు పోలింగ్ కేంద్రాలలో ఈవియంలు మోరాయించడంతో పోలింగ్ నత్త నడకన సాగింది.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట మైన చర్యలు చేపట్టారు.

## గెలుపు గుర్రం ఎవరు?

మొదటిపేజీ తరువాయి

కంచుకోటలా మారిపోయింది. అలాంటి వైయస్ కుటుం బంలో మొట్ట మొదటిసారిగా చీలికలు మొదలై ముఖ్య మంత్రి వైఎస్ జగన్ చెల్లెలు వైయస్ షర్మిల కడప కాంగ్రెస్ ఎంపీగా బరిలోకి దిగడంతో పాటు రాజకీయంగా నియోజ కవర్గంలో చురుగ్గా పావులు కదపడంతో మొదటిగా టీడీపీ వైసీపీ మధ్యనే ప్రధాన పోటీ అనుకున్న ఎన్నికలు కాస్త వైయస్ షర్మిల రాకతో ముక్కోనపు పోటీగా తయారయ్యా యి. ఈ ముక్కోణపు పోటీలో గతంలో భారీ మెజారిటీతో గెలుపొందిన వైసీపీ అభ్యర్థులు మునుపటి మెజారిటీ దక్కించుకోగలరా లేదా అంతకంటే ఎక్కువ మెజారిటీని సాధిస్తారా అన్నది ప్రస్తుతం ప్రతి మెదడును తొలిచే ప్రశ్న? ఈ ముక్కోనపు పోటీలో సామాన్య ఓటర్ నాడిని పసి కట్టలేని ప్రజలు ఎటు తేల్చుకోలేని స్థితిలో ఉన్నారు.

## ప్రశాంతంగా సార్వతిక ఎన్నికలు

### బారులు తీరిన ఓటర్లు



ముద్దనూరు మేజర్‌న్యూస్ : మండలలో మేజర్ పంచాయతీ పరిధిలోని 10 పోలింగ్ బూతులకు గానూ 3 పోలింగ్ కేంద్రంలలో 87.79 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ అధికారి తెలిపారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7గంటల నుంచి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.19 గ్రామ పంచాయతీలకు సంబంధించి 38 పోలింగ్ కేంద్రాలలో 27,184 ఓటర్లు ఉండగా వృద్ధ ఓటర్లు, బాలింతలు ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం లోపు 50% ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ముగిసిన సార్వత్రికఎన్నికల ప్రక్రియ. పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సిఐ దస్తగిరి, సీఐ వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో 10 క్యూఆర్ టీం మొబైల్ వాహనాలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

# స్వల్ప ఘర్షణలు మినహా కడపలో పోలింగ్ ప్రశాంతం

### పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం

### ఉదయం నుంచి బారులు తీరిన ప్రజలు

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు





కడప సిటి మేజర్‌న్యూస్: కడప నగరంలో గత సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో స్వల్ప ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది ఎండలు మండిపోతున్నా ఓటర్లు మాత్రం ఎండను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచి బారులు తీరారు అసెంబ్లీ , పార్లమెంటు ఎన్నికలు ఒకే సారి జరిగిన సందర్భంగా ఒక్కో ఓటరుకు 5 నిమిషాలు నుంచి 7 నిమిషాలు వరకు సమయం పట్టింది కొంత మంది ఓటర్లు తెలిపారు ఇందులో భాగంగా కడప నియోజ కవర్గంలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ బి అంజాద్ భాషా, కూటమికి చెందిన టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన మాధవి రెడ్డిలు నగరం లోని పలు పోలింగ్ బూతులను సందర్శించి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి విజయరామరాజు,ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు కేంద్ర బలగాలు సైతం అల్లర్లు జరగకుండా నగరం లోని బూతులను పర్యవేక్షించారు ఇతర పార్టీలకు చెందిన నాయకులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత ఉండడం వల్ల కొంత వరకు పోలింగ్ కొంత మందకొడిగా జరిగినా మధ్యాహ్నం మూడు గంటలకు నుంచి సాయంత్రం 6: 30 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది ఇందులో మహిళలు, యువకులు ఎక్కువగా ఓటింగ్ లో పాల్గొన్నారు వృద్ధులు సైతం పెద్ద సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు కడపలో 6:30 గంటలకు పోలింగ్ శాతం 64% జరిగింది చివరి దశలో కడపలో ఓ పోలింగ్ బూతులోకి టిడిపి అభ్యర్థి మాధవి రెడ్డి ఆమె అనుచరులు వెళ్లినట్లు తెలుసుకున్న అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ బి అంజాద్ భాషా ఆయన సోదరుడు వైసిపి నాయకులు అక్కడికి వెళ్ళడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది ఇరువర్గాలు పరస్పరం రాళ్ళు రువ్వుకున్నారు దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు అనంతరం అనంతరం ఎన్నికల సిబ్బంది ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు తరలించారు ఈవీఎంల్లో నిక్షిప్తమైన ఆయా రాజకీయ పార్టీలనాయకుల భవితవ్యం జూన్ 4 వ తేదీన తేలనుంది.

## తల్లి రుణం తీర్చుకోలేనిది

### ప్రతి బిడ్డకు తొలి గురువు అమ్మ

### అను అకాడమీ డైరెక్టర్ రాధ




కడప అర్బన్, మేజర్ న్యూస్: ఎన్ని జన్మలెత్తిన కన్నతల్లి రుణం తీర్చుకోలేమని అనురాధ అకాడమీ డైరెక్టర్ సిరంగి రాధ అన్నారు. చెన్నూరులోని మాతమ్మ ఆలయ ప్రాం గణంలో సోమవారం భజన గురువు చిన్న రాజా ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు నిర్వ హించారు.అలయ భజన బృందంలోని తల్లులందరికి శాలువ కప్పి సత్కరిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లి,తండ్రి, గురువు, దైవం అని ఏనాడో మన పెద్దలు చెప్పారన్నారు. అందరికన్నా ప్రథమ స్థానం తల్లికి ఇచ్చా రని గుర్తు చేశారు. భగవద్గీత, ఖురాన్, బైబిల్ సహా అన్ని పవిత్ర గ్రంధాలు తల్లిని సన్మానించాలని చెబుతున్నాయని తెలిపారు.తల్లి ప్రేమ వెలకట్టలేనిద న్నారు. అనంతరం చిన్న రాజా మాట్లాడుతూ మాతృమూర్తుల మధ్య మదర్స్ డే వేడుకలు జరపడం తనకెంత సంతోషంగా ఉందన్నారు. ప్రతి బిడ్డకు తొలి గురువు అమ్మ అని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి తల్లులకు పంచిపెట్టా రు. ఈ కార్యక్రమంలో సిరంగి నాగ రత్నమ్మ,పెంచలమ్మ, వెంకటమ్మ,సిరంగి అనుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గం నుండి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సుగవాసి బాలసుబ్రమణ్యం ఒంటిమిట్ట మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. సోమవారం నిర్వహించిన ఎన్నికల సందర్భంగా ఆయన తన సోదరునితో ఒంటిమిట్ట మండలంలో పర్యటించడం జరిగింది. ప్రత్యక్షంగా ఆయన అన్ని పంచాయతీల్లోని బూతులలో ఎన్నికల శైలిని నిర్వహించే విధానాన్ని ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న విధానాన్ని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. మండల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. నియోజకవర్గ ప్రజల, భగవంతుని ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజక వర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకొని వస్తానని ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలతో ప్రజల ముందు ఉంటానని ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అత్యంత త్వరగా ఆ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ప్రయాణం సాగిస్తానని మండల ప్రజలకు తెలియజేయడం జరిగింది.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్డీయే కూటమి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి ఆదినా రాయణ రెడ్డి దేవగుడి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో తాను గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు యువత ఓటు వేయడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలవడం ఖాయమని దీంతో వైసిపి కనుమరుగు కావాల్సిందేనని అన్నారు. ఈసారి ఎన్నికల్లో యువత ఓటు హక్కును భారీ సంఖ్యలో పాల్గొని వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా పోలీసులు గట్టి భద్రత చర్యలు చేపట్టారని ఆయన అన్నారు.

## పులివెందులలో ప్రశాంతంగా ఎన్నికలు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో ప్రశాంతంగా కొనసాగిన ఎన్నికల ప్రక్రియ ఉదయం నుండి ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ కట్టిన ఓటర్లు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగింది. క్యూ లైన్ లలో బారులు తీరిన జనాలు ఎంతో ఓపిగ్గా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం రాత్రి 9 గంటల వరకు అధికారుల సమాచారం మేరకు 80.18 శాతం పోలింగ్ శాతం నమోదైనది. పలు పోలింగ్ కేంద్రాలలో ఇంకా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలైన్లలో వేచి ఉన్నారు. పులివెందుల పట్టణంలో దాదాపు 85% శాతం పోలింగ్ నమోదు కానున్నట్లు అంచనా. ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు కావలసిన సదుపాయాలను సమకూర్చారు. పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంతో అధికారులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ముగిసిన పోలింగ్.. పలుచోట్ల ఉద్రిక్తతలు



అట్లూరు, మేజర్ న్యూస్: ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది ఉదయం ఏడు గంటలకు మొదలై అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలంలోనీ 25 పోలింగ్ కేంద్రాలలో పలు చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు ఘర్షణలు చోటు చేసుకున్నాయి మండలంలో మొత్తం ఓటర్లు 18,899 ఇందులో పురుషుల ఓటర్లు 9360 మహిళా ఓటర్లు 9539 మంది ఉన్నారు సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మండలంలో 18899 ఓట్లకు గాను మొత్తం పోలైన ఓట్లు 14675 సుమారు 77.65% పోల్ అయింది ఇందులో 6,863 పురుష ఓటర్లు 7812 మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు ఇందులో పురుషుల కంటే మహిళ ఓటర్లు ఎక్కువగా పోలింగ్ లో పాల్గొన్నారు మండలంలోని కుంభగిరి గ్రామపంచాయతీలోని ఎస్ వెంకటాపురం కాలనీలో పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి నాయకులు టిడిపి ఏజెంట్ ను లోబర్చుకున్నారన్న విషయంలో ఇరువర్గలవారు స్వల్ప ఘర్షణ చోటు చేసుకున్నారు కామసముద్రంలో వృద్ధుడు సహాయకుని ద్వారా ఓటు వేసే విషయమై పోలింగ్ కేంద్రం వద్ద ఇరు వర్గాల వారు తోపులాటకు దిగారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమై ఎలాంటి ఉద్రిక్తత వాతావరణం లేకుండా చర్యలు చేపట్టారు అట్లూరు ఎస్సై కేసిరాజు అప్రమత్తమై ఘర్షణలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఎన్నికల సరలి ని పరిశీలించేందుకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, బద్వేల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ , ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునెడ్డి, నందగోపాల్ రెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య , ముడమాల ప్రభాకర్ రెడ్డి మండలంలోని పలు కేంద్రాలను ఎన్నికల సరళిని పరిశీలించారు

# పోలింగా... పుల్లింగా



### దలవాయిపల్లిలో ఈవీఎంల ధ్వంసం

పుల్లంపేట మండలం దలవాయిపల్లి గ్రామంలో బూత్ నంబర్ 192 లో ఈవీఎం ను ధ్వంసం చేశారు. పోలింగ్ బూత్‌లో ఉన్న కూట మి ఏజెంట్ రాజారెడ్డి పై వైసీపీ నాయకులు పోలింగ్ స్టేషన్లో లేకుండా బయటకు తీసుకువచ్చి దాడి చేయడం, అతనిని అపహరించేందుకు ప్రయత్నించడం, ఇదే సమయంలో పోలింగ్ బూతులో ఉన్న ఈవీఎం మెషిన్ లు ధ్వంసం కావడంతో ఒక్కసారిగా పుల్లంపేట మండలం ఉలిక్కిపడింది. వెంటనే దలవాయిపల్లిలో పోలింగ్ ఆగిపోవడంతో అక్కడికి హుటాహుటిన పోలీస్ ఉన్నతాధికారులు, ఎన్నికల పరిశీలకులు చేరుకొని పరిస్థితిని సమీక్షించి, కొత్త ఈవీఎంలను ఏర్పాటు చేశారు. అయితే గ్రామంలోకి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారు కాబట్టి తామ ఓటింగ్ లో పాల్గొనమని, తమ పార్టీ ఏజెంట్ రాజారెడ్డిని ఎక్కడ ఉంచారో తెలిపి తీసుకురావాలని, లేకపోతే వైసిపి ఏజెంట్లను కూడా బయటికి పం పించాలని గ్రామస్తులు డిమాండ్ చేయడంతో వైసిపి ఏజెంట్ కూడా బయటకి పంపించి పోలింగ్ నిర్వహించారు. ఇదే సందర్భంలో టిడిపి నాయకులు ముక్కా రూపానంద రెడ్డి, బత్యాల చంగల్ రాయుడు తో పాటు బిజెపి నాయ కులు జనసేన నాయకులు అక్కడికి చేరుకోవడంతో ఒక్కసారిగా గ్రామస్తులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం చేయి దాటుతుండ డంతో పోలీసులు జోక్యం చేసుకొని నాయకులతో మాట్లాడి తిరిగి ప్రశాంతం గా పోలింగ్ జరిగేలా చర్యలు చేపట్టారు. మొత్తానికి ఈసారి పుల్లంపేట మండలంలో జరిగిన సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమయ్యాయి.



# పోటెత్తిన జనాలు





వేచి ఉండి ఓటు వేసి, నవ్వుకుంటూ వెళ్తుండడం చూస్తుంటే ఓటరులో వచ్చిన చైతన్య అధికారులను కూడా ఆశ్చర్యపరిచింది. నడవలేని పరిస్థితుల్లో కూడా కొందరు ఓటర్లు పోలింగ్ స్టేషన్కు వచ్చి మరి ఓట్లు వినియోగించుకోవడంతో ఈసారి పోలింగ్ కళకళలాడింది.

జూన్ 4 వరకు టెన్షన్ టెన్షన్

మే 13 న ముగిసిన పోలింగ్ తర్వాత పోటీ చేసిన అభ్యర్థుల భవిష్యత్తు ఈవీఎంలలో నిక్షిప్తమయింది. కడప అన్నమయ్య జిల్లాలో చిన్న చిన్న సంఘటనలు, రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలు తప్పించి, మిగిలిన జిల్లా మొత్తం ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. మరి గత రెండు నెలలుగా కుటుంబంతో సహా ప్రజల్లో ఉండి తమకు ఓటేయండి అంటూ ప్రతి ఓటరు గడప తొక్కిన అభ్యర్థులు మాత్రం పోలింగ్ ఎటువైపు జరిగిందో తెలియక, తమ భవిష్యత్తు కోసం జూన్ 4 వరకు టెన్షన్ టెన్షన్ గా ఉండవలసిందే. మొత్తానికి కడప



అన్నమయ్య జిల్లాలో పోలింగ్ మాత్రం చాలావరకు ప్రశాంతంగానే ముగియడం అధికారుల తీరుకు అర్థం పడుతుంది.